# ‘యూజీ’తోనే బ్రేక్!

- పీజీలకు ముఖం చాటేస్తున్న యువత
- ఉద్యోగ, ఉపాధి కోసమే డిగ్రీలు పూర్తి
- ఎంఎస్ పేరుతో విదేశాలకు పయనం
- ఏటా 20% తగ్గుతున్న ప్రవేశాలు
- భవిష్యత్తులో బోధనా సిబ్బంది కొరత తీవ్రం



హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని యువత అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ)కోర్సులతోనే సరిపెట్టుకుంటున్నారు. పీజీ కోర్సులకు ముఖం చాటేస్తున్నారు. బీటెక్ తరువాత ఎంటెక్‌లు, డిగ్రీల తరువాత ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్‌లు, బీబీఏ తరువాత ఎంబీఏ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి యువత వెనకడుగు వేస్తున్నారు. పీజీల్లో ప్రవేశాల సంఖ్య ప్రతి ఏటా గణనీయంగా పడిపోతున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ.. ప్రైవేటు ఇంజినీరింగ్, పీజీ కాలేజీల్లో 20 శాతానికి పైగా సీట్లు మిగులుతున్నాయి.

### ఎంటెక్‌పై నిరాసక్తత

ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్ వంటి సాధారణ పీజీలతోపాటు ఇంజినీరింగ్ విద్యార్థులు బీటెక్ తర్వాత ఎంటెక్‌లో ప్రవేశాలు పొందడానికి నిరాసక్తత చూపించడం గమనార్హం. డిగ్రీలు కేవలం సివిల్ సర్వీసులు, స్టేట్ సర్వీసులు(గ్రూప్-1, గ్రూప్-2), పోలీసు, టీచర్ వంటి ఉద్యోగాలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నారు. లెక్చరర్లు వంటి పోస్టుల వైపు వెళ్లడానికి డిగ్రీ హోల్డర్లు ముందుకు రావడం లేదు. యువత డిగ్రీతోనే నిలిచిపోవడంతో ఆ ప్రభావం భవిష్యత్తు పరిణామాలపై పడే అవకాశాలున్నాయని పలువురు సీనియర్ ప్రొఫెసర్లు హెచ్చరిస్తున్నారు.

### 90శాతం మంది అక్కడే సెటిల్

రాష్ట్రంలో బీటెక్, డిగ్రీలు పూర్తి చేసి, ఎంఎస్సీ కోసం విదేశాలకు వెళ్తున్నారని, ఎంటెక్ కాలేజీల్లో ప్రవేశాలు పొందే విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ఇదో కారణమని జేఎన్‌టీయూ హైదరాబాద్ రెక్టార్ డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. విదేశాలకు వెళ్లిన వారిలో 90 శాతం అక్కడే స్థిరపడుతుంటే.. కేవలం 10 శాతం విద్యార్థులు మాత్రమే తిరిగి ఇక్కడకు వస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే గ్రామీణ నేపథ్యానికి చెందిన యువత కేవలం ప్రభుత్వ లేదా ఇతర ఉద్యోగాలే లక్ష్యంగా చేసుకుంటున్నారని, దాని కోసం మాత్రమే బీఏ, బీఎస్సీ, బీకామ్ వంటి సాధారణ డిగ్రీలు చేస్తున్నారని ఓయూ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం కుమార్ తెలిపారు. ఈ విషయం తమ అధ్యయనంలో కూడా తేట తెల్లమైందని పేర్కొన్నారు.

### ప్రభుత్వం దృష్టి సారించాలి

యువత కేవలం డిగ్రీ కోర్సులకే పరిమితమవడంతో మున్ముందు ఉన్నత విద్యా కాలేజీల్లో బోధనా సిబ్బంది కొరత ఏర్పడుతుందని, రాష్ట్రంలో సకాలంలో నియామకాలు చేపట్టకపోవడంతో.. పీజీల్లో ప్రవేశాలు పొందకపోవడానికి మరో కారణంగా నిలుస్తుందని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేశ్‌బాబు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పీజీలు, పీహెచ్‌డీల ప్రాముఖ్యత గురించి యువతకు మార్గనిర్దేశనం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు ప్రొఫెసర్లు సూచిస్తున్నారు.

# పైసలొస్తయనే గ్యారెంటీ లేదు!

- కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించని సర్కారు
- కొత్తగా రోడ్ల మరమ్మతులకు ముందుకురాని వైనం
- దెబ్బతిన్న రోడ్ల దుస్థితిపై ఆర్‌అండ్‌బీలో విస్తృతచర్చ



హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో కొత్త పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని తెలుస్తున్నది. చిన్నచిన్న మరమ్మతు పనులకే కూడా కాంట్రాక్టర్లు విముఖత చూపుతున్నారని సమాచారం. మరోవైపు ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి, నిర్వహణను ప్రైవేటుకు అప్పగించేందుకు హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్) రోడ్లకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఇప్పుడున్న రోడ్ల పనుల సంగతే ఏమీ తేలకపోవడతో, హ్యామ్ రోడ్ల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయనే వాదన వినిపిస్తున్నది.

### నమ్మకం లేదు సార్!

ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి, నిర్వహణకు హ్యామ్ విధానాన్ని పరిశీలిస్తున్నది. రూ.28,000 కోట్లతో 17,000 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మొదటి దశలో 5,189 కిలోమీటర్లమేర రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఎంపిక చేసిన రోడ్ల మరమ్మతుల కోసం ఆర్‌అండ్‌బీశాఖ టెండర్లు పిలిచింది. సుమారు రూ.300 కోట్ల విలువైన పనులను ఎంపిక చేయగా రూ.160 కోట్ల పనులకు టెండర్లు ఆహ్వానించింది. కానీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఇప్పటికే రోడ్ల మరమ్మతులకు సంబంధించిన సుమారు రూ.1,000 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండగా మళ్లీ కొత్తగా చేసే పనులకు బిల్లులు వస్తాయో రావవోనని కాంట్రాక్టర్లు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోడ్ల అభివృద్ధి, మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి కనిపించడం లేదని ఆర్‌అండ్‌బీ అధికారవర్గాల్లో చర్చ నడుస్తున్నది.

## కశ్మీర్‌లోని తెలంగాణవాసులకు సాయం చేస్తం

### పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ) : జమ్ముకశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణవాసులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తరపున కశ్మీర్‌లో చిక్కుకున్న పర్యాటకులకు తగిన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ ఘటనపై పర్యాటకశాఖ అధికారులు.. ఢిల్లీలోని తెలంగాణభవన్ అధికారులతోపాటు కేంద్ర ఏజెన్సీలతో పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల జమ్ముకశ్మీర్ పర్యటనకు వెళ్లినవారి వివరాలు అందించాలని ఆయన టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లను కోరారు. పర్యాటకుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు, ప్రభుత్వ సాయం అందించేందుకు ఆ వివరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. పర్యాటకుల సహాయం కోసం 9440816071, 9010659333, 040 23450368 హెల్ప్‌లైన్ నంబర్లు, టూరిజం ఫిర్యాదు నంబర్ 7032395333, టోల్‌ఫ్రీ నంబర్ 180042546464 అందుబాటులో ఉంటాయని మంత్రి జూపల్లి వెల్లడించారు.

## డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీకి అభినందనలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): ఇండియా జస్టిస్ రిపోర్టు-2025లో తెలంగాణ పోలీసుశాఖ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డిని అభినందించారు. గురువారం పోలీసు కమాండ్‌కంట్రోల్ సెంటర్‌లో వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐజేఆర్ రిపోర్టు సారాంశాన్ని డీజీపీ జితేందర్ సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ అధికారులకు రేపు వర్క్‌షాప్

### అధికారులు హాజరుకావాలని ఆశాఖ డైరెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఆశాఖ అధికారులకు వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఖైరతాబాద్‌లోని కమిషనర్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో నిర్వహించే ఒకరోజు వర్క్‌షాప్‌కు రాష్ట్రంలోని జెడ్పీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సీఈవో), జిల్లాల రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు (డీఆర్డీవో), జిల్లాల పంచాయతీ అధికారులు (డీపీవో), జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్లు హాజరుకావాలని ఆశాఖ డైరెక్టర్ సృజన గురువారం ఆదేశాలు జారీచేశారు. యువవికాసం, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుతోపాటు పారిశుద్ధం, తాగునీటి ఎద్దడి, ఉపాధిహామీలు పనులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు మంత్రి ధనసరి సీతక్క, కార్యదర్శి లోకేశ్‌కుమార్ తదితరులు హాజరవుతారని ఆమె తెలిపారు.

## విచారణ ఎదుర్కోవాల్సిందే!

### షాదీడాట్‌కామ్ టీంకు తేల్చిచెప్పిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): ఫేక్ ప్రొఫైల్‌తో ఓ యువతిని మోసగించిన కేసులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని షాదీ డాట్ కామ్ డైరెక్టర్, టీంలీడర్, ఉద్యోగులకు హైకోర్టు తేల్చిచెప్పింది. యానం ఎమ్మెల్యే ఫొటోతో రాజమండ్రికి చెందిన చెరుకూరి హర్ష అలియాస్ జోగడ వంశీకృష్ణ ప్రొఫైల్ పెట్టగా, జూబ్లీహిల్స్‌లోని ఓ డాక్టర్ సంప్రదించింది. హర్ష తల్లి డాక్టర్ అని, అమెరికాలో ఉన్నారని, ఐటీశాఖ బ్యాంకు ఖాతాలను సీజ్ చేసిందని నమ్మించి యువతి నుంచి రూ. 11లక్షలు కాజేశారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా, ఫొటోలను మార్ఫింగ్ చేస్తానని బెదిరించారు. దీంతో ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో ఒకరి నుంచి రూ.27లక్షలు, ముంబైలో మరొకరిని మోసం చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. ఈక్రమంలో చెరుకూరి హర్షతోపాటు షాదీ డాట్ కామ్ డైరెక్టర్ అనుషమ్ మిట్టల్, తమిళనాడులోని టీం లీడర్ విఘ్నేశ్, బెంగళూరులోని మేనేజర్ సతీశ్ నానయ్యలను నిందితులుగా చేర్చారు. తమపై పోలీసు కేసును కొట్టేయాలన్న వీరి పిటిషన్‌ను జస్టిస్ తుకారాంజీ గురువారం విచారించారు. బీఎన్‌ఎస్‌ఎస్ 35(3) కింద పోలీసులు వీరికి నోటీసులు ఇచ్చి.. విచారణ చేయాలని తుది ఉత్తర్వులు జారీచేసి పిటిషన్‌పై విచారణ ముగించారు.

## మెట్రో యాడ్స్‌పై హైకోర్టు విచారణ

### మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు • ఈనెల 29కి విచారణ వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మెట్రో రైళ్లల్లో ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్‌యాప్ ప్రకటనలను తొలగించాలని దాఖలైన పిల్‌ను గురువారం హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. గేమింగ్‌యాక్ట్-2017 ప్రకారం యాడ్స్‌కు అనుమతించిన మెట్రో డైరెక్టర్లపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని న్యాయవాది నాగూర్ బాడు పిల్ దాఖలు చేశారు. 2022 తర్వాత గేమింగ్ యాడ్స్‌ను అనుమతించలేదని మెట్రో తరపు న్యాయవాది వివరించారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు జారీ చేస్తూ.. విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

## ఎప్‌సెట్‌కు 3.7 లక్షల దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కు 2,20,049 అప్లికేషన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తేతెలంగాణ): తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష (టీజీఎప్‌సెట్)కు గురువారం సాయంత్రానికి 3,06,796 దరఖాస్తులు వచ్చాయి. ఇంజినీరింగ్‌కు పెద్దసంఖ్యలో అంటే 2,20,049 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 86,493 మంది, రెండింటికి 254 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకు అవకాశం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

## ఆర్‌యూపీపీటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా జగదీశ్

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తేతెలంగాణ): రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సీ జగదీశ్, ప్రధాన కార్యదర్శిగా ములకనూరి శంకర్ ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వీరి ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడారు. ఆర్‌యూపీపీటీఎస్ పోరాట ఫలితంగానే భాషా పండిట్ల అప్‌గ్రేడేషన్ సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



నేడే బ్రహ్మాండమైన విడుదల




| | | | |
|---|---|---|---|
| PRASADS | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.55PM | MIRAJ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 5.20PM |
| PVR | ఆర్.కె - బంజారాహిల్స్ 5.35PM | MIRAJ | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.45PM |
| PVR | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.05PM | MIRAJ | మిరజ్ సినిమాస్ - చందానగర్ 5.20PM |
| PVR | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.55PM | MIRAJ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.00PM |
| PVR | నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.05PM | MIRAJ | లక్ష్మినరసింహ - మియాపూర్ 5.00PM |
| PVR | గలేరియా - పంజాగుట్ట 7.40PM | ASIAN | ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.30PM |
| PVR | పివిఆర్ - ఎర్రమంజిల్ 10.25PM | AAA | ఎఎఎ - అమీర్‌పేట్ 10.20,5.00PM |
| PVR | పివిఆర్ - మూసారంబాగ్ 7.35PM | AMB | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,4.30PM |
| PVR | ఐకాన్ - హైటెక్ సిటీ 4.40PM | GPR | జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,7.45PM |
| PVR | ATRIUM మాల్ -గచ్చిబౌలి 5.05PM | TIVOLI | టివోలి - సికింద్రాబాద్ 1.50PM |
| PVR | PRISM మాల్ - గచ్చిబౌలి 12.00PM | ASIAN | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,5.00PM |
| Cinépolis | లులు మాల్ - కూకట్‌పల్లి 5.10PM | ASIAN | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,1.30PM |
| Cinépolis | CCPL - మల్కాజ్‌గిరి 4.55PM | ASIAN | ఏషియన్‌రాధిక - కాప్రా 1.30PM |
| Cinépolis | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 2.05PM | MOVIETIME | స్కైమాల్ - సనత్‌నగర్ 7.30PM |
| Cinépolis | మంత్రామాల్ - అత్తాపూర్ 1.35PM | ASIAN | సినీప్లానెట్ - కొంపల్లి 10.30,4.30PM |
| Cinépolis | టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి 5.45PM | ASIAN | లక్ష్మీకళ - మూసాపేట్ 6.15PM |
| INOX | ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.55PM | MULTIPLEX | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 4.50,7.30PM |
| INOX | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40PM | ASIAN | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,7.35PM |
| INOX | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 7.20PM | JP | జెపి - చందానగర్ 10.30,4.30PM |
| INOX | అశోక ఎ/సి - వై.జంక్షన్ 2.00PM | | |

పివిఆర్ యస్2 - వరంగల్, ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్, ఏషియన్ గీతా - నిజామాబాద్, పివిఆర్ వేణు - నిజామాబాద్, జిహెచ్ఆర్ - కోదాడ, పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, వెంకటేశ్వర - వనపర్తి, మిరజ్ - రాయచూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC లక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.25,12.55,3.25,8.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.05,1.55,7.40,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.00,7.40,10.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.25,2.20,5.10,8.00,10.50
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.10,2.00,4.50,7.40,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.50,4.40,7.30,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.30,2.20,5.10,8.00,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.00,1.50,5.00,7.40,10.50
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,1.50,7.40,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.00,7.10,10.10
Cinépolis సుధ - శాలిబండ 12.00,2.50,5.40,8.30,11.20
Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి 10.30,11.30,1.20,2.20,4.10, 5.10,7.00,8.00,9.50,10.50
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,4.50,7.40,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,1.55,7.40,10.30
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,2.10,5.00,7.50,10.40
MIRAJ మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,1.50,4.40,7.30,10.20
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
APARNA అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.55,7.55,10.55
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.10,2.00,4.50,7.40,10.40
ASIAN లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.20
SHAH షా కాంప్లెక్స్ - చింతల్




సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI విమల్ ఎ/సి - బాలానగర్ | MYTHRI రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
సాయిపూజా ఎ/సి - సూరారం | పెన్షన్ ఎ/సి - ఖైరతాబాద్ | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్


MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ | ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP




27.04.2025 (ఆదివారం నుండి) దేవి 70 - ఎం.ఎం. ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND